# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : మంగళవారం 27 మే 2025

DIGITAL EDITION

## మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో

# పాక్‌కు చూపించాం



ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహెూద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు.మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోదీ పేర్కొన్నారు.. భారత మహిళల సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారతదేశ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ..



ప్రజా గొంతుక డెస్క్ సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు.

## పుష్కరాలను చాలెంజ్‌గా తీసుకున్నాం

ప్రజా గొంతుక డెస్క్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగిన సరస్వతీనది పుష్కరాలను చాలెంజ్‌గా తీసుకున్నామని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.పుష్కరాలలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మంత్రి అభినందించారు. సోమవారం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 12 రోజుల నుంచి పుష్కరాలకు వొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు.



## రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ వాయిదా



ప్రజా గొంతుక డెస్క్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలో లేకపోవడంతో తెలంగాణ పీసీసీ కార్యవర్గ నిర్ణయం వాయిదా పడింది. ఈ నెల 30 మరోసారి ఢిల్లీ రావాలని సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్‌కు అధిష్ఠానం సూచించింది.మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. పీసీసీ కార్యవర్గంపై ప్రకటన వస్తుందని తొలుత ఆశించినప్పటికీ.. ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ప్రక్రియ వాయిదా పడింది.

## శతాబ్దపు అతి పెద్ద మోసం

# అభయ హస్తం..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు.200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు కేటీఆర్.ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు.పదిమంది నేతలు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు

## సిరిసిల్లలో ఉద్రిక్తత..

ప్రజా గొంతుక డెస్క్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. క్యాంపు ఆఫీసులో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు, దీన్ని బీఆర్‌ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది.ఒకరినొకరు నెట్టుకోవడంతో సీఎం రేవంత్ రెడ్డి పోటో పగిలిపోయింది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.కాగా క్యాంపు ఆఫీసులో సీఎం పోటో పెట్టాలని బీఆర్‌ఎస్ నేతలు ప్రొటోకాల్ పాటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.


# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా




ప్రజా గొంతుక డెస్క్ విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్ పి డిసిఎల్ సి పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్ సతీమణికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు.

# నేడే టెంకాయ పూజ సామాగ్రికి వేలం పాట.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయానికి సంబంధించిన వేలం పాట ను మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు కాలేజీ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సార శ్రీనివాస్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ధారావత్తు లక్ష రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

# తూప్రాన్ నూతన డీఎస్పీని కలిసిన షేక్ అలీ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 26:




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనార్టీ యువ నాయకుడు షేక్ అలీ తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసి డీఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన నరేందర్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ గౌడ్, సాయి ప్రణయ్, నరేందర్, విక్కీ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# నిరుపయోగంగా మరుగుదొడ్లు మూత్రశాలలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 26:

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలోని కూరగాయల మార్కెట్ లో గల మరుగుదొడ్లు,మూత్రశాలలు నిర్మించినప్పటికీ వాడుకంలో లేక మార్కెట్లోని కూరగాయల వ్యాపారస్తులు, వినియోగదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. అలాగే డ్రైనేజ్ పూర్తిగా ధ్వంసమై మురుగునీరు బయటకు రావడంతో దుర్వాసనతో కూరగాయల అమ్మకం దారులు తీవ్ర అవస్థలకు గురికావాల్సి వస్తుంది.కావున గ్రామ పంచాయతీ సెక్రెటరీ తక్షణమే మరుగుదొడ్లను మూత్రశాలలను వాడుకలోకి తేవాలని కూరగాయల అమ్మకం దారులు కోరుకుంటున్నారు.

# భూస్వాములకు దొరలకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి పాత్రికేయులు మునీర్

క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు: రామిల్ల శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుడు,సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందడం బాధాకరమని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ అన్నారు. మునీర్ మృతి పట్ల సోమవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్259/19 ఆధ్వర్యంలో మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ మునీర్ మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు అని, చిన్నతనం నుంచే బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించారు.సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో భూస్వాములకు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెరుగు నారాయణ, కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోలు దాసరి శ్రీనివాస్, మామిడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే పిల్లల భవితకు పునాది...

-మండల విద్యాధికారి జి.సురేష్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 (ప్రజా గొంతుక ):



2025-26 బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మండల విద్యాధికారి జి.సురేష్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు మరియు మదర్స్ కమిటీ లకు సమావేశం నిర్వహించడమైనది.ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు పునాది వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకుంటారని, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లలో చదివే 5o వయస్సు గల ప్రతి విద్యార్థిని సమీపంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని సూచిం చారు.అలాగే ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థిని సమీపంలో గల ఉన్నత పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులను కోరడమైనది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడిపిఓ బి.హేమలత, సూపర్వైజర్ నాగరాణి, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,బజారన్న,మునెప్ప,లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు,సి.ఆర్.పి.లు పరమన్న, పద్మ లు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిన్యాక్ సెంటర్ ప్రభుత్వ రంగసంస్థఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువకులకు బెల్లంపల్లి నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి) ఆధ్వర్యంలో మూడు నెలల శిక్షణ ను అందించి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలకు తోడ్పాటు అందిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో భాగంగా ఎవరైతే అభ్యర్థుల శిక్షణ పొందుతారో వారికి ఉచిత భోజన వసతి మరియు యూనిఫామ్ ను అందించనున్నారని కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ కోర్సులకు అర్హత పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి ల్యాండ్ సర్వేయర్ కోర్సుకు ఇంటర్ ఐటిఐ ఉత్తీర్ణత కలిగి ఉండాలి అలాగే ప్లంబింగ్ జనరల్ కోర్సు కు ఎనిమిదవ తరగతి ఉంటే సరిపోతుంది. ఎవరైతే పైన తెలిపిన కోర్సులలో శిక్షణ పొందటానికి ఉత్సాహం వంతులు ఉన్నారో ఈ నెల 31వ తేదీలోగా తాళ్ల గురజాల రోడ్డు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల దగ్గర లో న్యాక్ సెంటర్లో సంపాదించగలరు పూర్తి వివరాలకు చరవాణి నెంబర్ 96401103555 సంప్రదించవచ్చని న్యాక్ సెంటర్ అధికారులు తెలిపారు

# బాధితునికి సీఎం సహాయనిధి చెక్కు అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 26:



వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మరియు నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , శివంపేట మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా చొరవతో మరియు యువ నాయకులు బొమ్మిడాల శంకర్ ప్రోత్సాహంతో మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా 60,000 వేల రూపాయలు పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి మరియు బుర్ర మురళి గౌడ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హంసన్ పల్లి రామ్ రెడ్డి ,సాలె ప్రభు శంకర్,గులయ్య గారి రాములు ,ముప్పిడి సత్తయ్య, సాలె దశరథ , కొత్తపల్లి నాగరాజు , పిల్లి వెంకటయ్య ,హంసన్ పల్లి మోహన్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,బెస్త కృష్ణయ్య, పిల్లి కిష్టయ్య, పిల్లి మధు,పెద్దపులి సతీష్, బాసంపల్లి నరసింహులు ,గొల్ల స్వామి, తలారి హనుమంతు,గుల్లయ్యగరి రవి,బొమ్మిడాల మహేష్, పిల్లి నరేష్ ,గాండ్ల ఆంజనేయులు, జింక మల్లేష్ ,పిల్లి సుధాకర్,గుర్రాల ప్రవీణ్, ముస్కురి కన్నయ్య ,గాండ్ల కుమార్ ,గుర్రాల భూపాల్ గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి పర్యటించనున్నారని...

– జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 ( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం 27వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన లో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్ కు వినతిపత్రాలనుసమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 26 :




మెదక్ జిల్లా.తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను సోమవారం ఉదయం సుష్మా హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అత్యంత నిష్ణాతులైన మల్టి సూపర్ స్పెషాలిటీ వైద్యులను ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి ప్రామాణికమైన వైద్యం అందించే విధంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగులకు అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించి మరింత మెరుగైన చికిత్స కోసం రీ ఎక్స్పర్ట్ ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి సంపూర్ణ ఆరోగ్యం కోసం తమ సంస్థ సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, తోపాటు రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ ఈ-క్లినిక్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద్ బాబు, విశ్వశాంతిరెడ్డి, హర్ష, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి వి హైస్కూల్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మే/ 26




ఎస్ వి వి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులందరినీ ఇలా చూస్తుండటం ఆనందంగా ఉందని విద్యార్థులంతా ఉన్నత స్థాయికి ఎదిగి ఇలా గురువులను సత్కరించడం సంతోషకర విషయమని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా మంచి మార్గం వైపు పయనించాలని, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. మీరు మీ పిల్లలని మీ లాగే ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ప్రోత్సాహం అందించడంతో పాటు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారిని మరువరాదని అన్నారు. నేను అనే భావన పక్కన పెట్టి మనం, మన దేశం అనే భావన పెంపొందించు కోవాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి ఆట పాటతో ఎంజాయ్ చేశారు. ఈ వేడుకలో పాల్వాయి నవీన్ రెడ్డి, గొట్టం కిరణ్, రావుల శ్రీకాంత్ , బానోతు రవీందర్ , నర్సింగం వెంకటేశ్వర్లు , గంగాపురం రవి , వెలిశాల హారిక , మారగాని హరిత , ఎలుక కవిత , నెలకుర్తి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆదుకోండి ఓ తల్లి కన్నీటి ఆవేదన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



28 ఏళ్లగా దివ్యాంగ కుమారున్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లిఅందని ప్రభుత్వ సహాయం ఎన్నికల్లో నాయకులు నా దివ్యాంగ కుమారుడు ఓటు వినియోగించుకుంటున్నారు ఉండటానికి గూడైనా కల్పించండి అంటూ ఆవేదనకేర్ టేకర్ వేతనం అందించి ఆదుకోవాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తిమధిర : నా కుమారుడిని ఆదుకోండి అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న విషాద ఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో చోటు చేసుకుంది.పుట్టుకతోనే కాళ్లు,చేతులు చచ్చుబడి వికలాంగుడిగా పుట్టిన కొడుకును ఓ తల్లి దాదాపు 28 ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటోంది.ఒక పక్క కొడుకుని చూసుకుంటూనే కూలి పనులు వెళుతూ జీవనం సాగిస్తుంది.ఇటీవల కాలంలో ప్రభుత్వ పథకాలు కూడా అందకపోవడంతో జీవనం భారంగా మారింది.దీంతో శారద అనే ఆ మహిళ వికలాంగుడైన కొడుకుతో ప్రభుత్వ సాయం కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారులకు వివరించిన తమ సమస్యలు విన్నా అధికారులు ప్రభుత్వ సహాయం అందించేటందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కన్నీటి పర్యంతమైంది.మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన ముత్తారపు చిరంజీవి శారద దంపతులకు దివ్యాంగ కుమారుడు శ్రీనివాస్(28) కుమార్తె శివాని ఉన్నారు.శారదా భర్త ముత్తారపు చిరంజీవి అద్దెకు ఆటోను తీసుకొని నడుపుతున్నాడు అయితే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకి కిరాయిలు లేక కుటుంబ భారం మరింత కష్టంగా మారింది.ఓవైపు తన కుమార్తె పీజీ చదువుతుందని తనకు ఫీజులు కట్టే స్థితిలో కూడా లేమని శారద విలపించింది.వికలాంగుడైన కొడుకుకు వచ్చే పెన్షన్ 4 వేలు డైపర్లకు కూడా సరిపోవట్లేదని వాపోయింది.అంతేగాక 30 ఏళ్లగా వారు ఉండటానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదని అద్దె ఇంట్లోనే ఉంటున్నామని అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.నా కుమారుడిని బాగు చేసుకోవడం కోసం హైదరాబాద్,విజయవాడలో అనేక హాస్పిటల్లో తిరిగిన ఫలితం దక్కలేదంది.ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇచ్చి నా దివ్యంగా కుమారుడు శ్రీనివాసు ఓటును వినియోగించుకుంటున్నారు కానీ మాకు ఎవరూ న్యాయం చేయట్లేదు చెప్పుకొచ్చింది.స్థానిక ప్రజా ప్రతినిధి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం తరపున కనీసం మాకు ఉండటానికి గుడైనా కల్పించాలని,అలాగే కేర్ టేకర్ వేతనం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటుంది.



# బెల్లి లలితక్కకు ఘనంగా నివాళి అర్పించిన.టియు జేఏసీ

భువనగిరి మే 26 ప్రజా గొంతుక ప్రతినిధి.

భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమ గాన కోకిల బెల్లి. లలితక్క 26వ వర్ధంతి వేడుకలను టి యు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీజేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బెల్లి లలితక్క ఆట పాటలతో ప్రజలను ఉద్యమం వైపు మళ్ళించారని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఏర్పాట్లు బెల్లి లలితక్క పాత్ర మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో బెల్లీ లలితక్క కుమారుడు సూర్యం. టి యు జేఏసీ.ఉద్యమ కళాకారుల.వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి టియు జెఏసి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య. యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ చంద్రకళ అనురాధ కొత్త లలిత గంగిరాజు.తదితరులు పాల్గొన్నారు

# గోల్డ్ మెడల్ సాధించిన మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థిని బొమ్మకంటి పూజ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




ఇటీవల మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన గోల్డ్ మెడల్ జాబితాలో చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బి.కాం కంప్యూటర్ 20-04-4024-405-008) ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించి యూనివర్సిటీ స్థాయిలో బంగారు పథకాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.వి.సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని. వారి కలలను సాకారం చేసుకోవాలని కోరారు.మరియు బంగారు పథకాన్ని సాధించిన విద్యార్థినికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించడమే కాకుండా ఐదువేల నగదు బహుమతిని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి

ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు. శివంపేట.ప్రజాగొంతుక న్యూస్,మే 26 :

తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి సందర్భంగా ఆమె యొక్క ఆశయాలను గుర్తు చేస్తూ ఆమె పాట ఒక విప్లవం ఆమె మాట చైతన్యం ఆమె పాట తూట.ఆమె యొక్క బాట పాలకవర్గం ఆమె యొక్క శరీరాన్ని మాత్రం 17 ముక్కలలు గా చేయగలిగారు.గాని ఆమె యొక్క ఆశయాలను మాత్రం వేరు చేయలేకపోయారు. లలితక్క కుటుంబం నల్గొండ జిల్లా నాంచారపేట గ్రామం నుండి పేదరికం వల్ల భువనగిరి వలస పోవడం జరిగింది. 16 ఏండ్ల వయస్సు నుండి కాటన్స్ స్పెల్లింగ్ మిల్లులో పనికి వెళ్ళేది. ఒకపక్క కూలీగా పని చేస్తూ మరో పక్క ఉద్యమాలలో పనిచేయడం జరిగింది. మహిళల హక్కుల కోసం మహిళా స్రవంతిని ఏర్పాటు చేసి మహిళలకు స్ఫూర్తిని కలిగించిన మహావీరశాలి బెల్లిలలితక్క ప్రజలను చైతన్యం చేసి ప్రజాముద్యమాలు నడిపిన వీరనారి అణగారిన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన యువతి లలితక్క ప్రజా ఉద్యమాలలో తన పాటను చైతన్యం చేసి మహిళలకు స్ఫూర్తి కలిగించాలని తన మాట తన యాస తన పాట రూపంలో ప్రజల్లో చైతన్యం పరుస్తూ మారోజు వీరన్న ఆదేశాల మేరకు 1997 మార్చిలో దగా పడ్డ తెలంగాణ ఉద్యమం భువనగిరి ప్రాంతంలో మొదటి సభ 40,000 మందితో సభ అంతా దద్దరిల్లేలా తన గళం విప్పింది అలాగే 1998 లో రెండవ సభ కూడా తన మాట తన మాటతో సభ దద్దరిల్లి తెలంగాణ అంతట బెల్లీ లలితక్క మాట వినిపించింది అలాగే తెలంగాణ ఉద్యమంలో పోరాడి ప్రజల్లో తన పాటను వినిపించి తెలంగాణ గాన కోకిలగా బిరుదు బెల్లీ లలితక్క అందుకోవడం జరిగింది.అలాగే ఆమె ఆశయాలను గుర్తు చేస్తూ తమ యొక్క స్తూపం వద్ద చిత్రపటానికి పువ్వులు పువ్వుల మాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు భక్తుల సిద్దేశ్వర ఆజాద్ పటేల్, హిందూ బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ పొంగలి నరహరి, సమన్వయ సమితి అధ్యక్షుడు నందు, రాష్ట్ర అధ్యక్షురాలు రేణుక, రజక సంఘం అధ్యక్షుడు మరిపల్లి శ్రీనివాస్,బెల్లీ లలిత అక్క కుమారుడు, సూర్యప్రకాష్. బెల్లి చంద్రశేఖర్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# రైతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే గారు

గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ పేస్ 1 నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే గారు..లి
జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక



ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్-1 పంపూహౌస్ నుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు . అనంతరం గంగమ్మ పూజ చేసి నీటిని ప్రారంభించారు . రిజర్వాయర్ నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకు వ్యవసాయానికి ఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేయడం జరిగినది.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడంతో కృష్ణా నదిలో నీళ్లు సామర్థ్యం పెరగడంతో గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీళ్లను అందించడం జరుగుతుంది. అధికారుల సహకారంతో రైతులు రెండు పంటలు కూడా పండించుకోవడం జరిగినది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది ఇప్పటివరకు 80% వరి ధాన్యములు ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇంకా మిగిలిన వరి ధాన్యంలో 20% వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు ప్రస్తుతం రెండు టీఎంసీల నీళ్లు నిలువ ఉండడం జరుగుతుంది. రెండు టీఎంసీ లు లో కొంత ఇబ్బందిగా ఉన్నది వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టిఎంసిల నీళ్లు నిలువ ఉంచి రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలి వృధా చేయకూడదని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, విజయ్ రెడ్డి, మహబూబ్, నవీన్ రెడ్డి,డి.వై రామన్న, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, గోవిందు, అంజి సాగర్ రవి సాగర్, నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు , అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రైతు సంఘం జిల్లా మహాసభలు

జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర వెంకన్న,అమర్లపుడి రాము
ప్రజా గొంతుక మే 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




దమ్మపేట:అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభలు 150 మంది ప్రతినిధులతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగి.అనంతరం సభ 24 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని.సంఘం గౌరవ అధ్యక్షులుగా కంగాల కల్లయ్య,అధ్యక్షులుగా బుర్ర వెంకన్న,ఉపాధ్యక్షుడిగా కల్లూరి కిషోర్,ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి రాము,సహాయ కార్యదర్శిగా భానోత్ ధర్మ కోశాధికారిగా మాచర్ల సత్యం.తో పాటు మరో19 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ.జిల్లాలో రైతుల సాగు భూములకు సాగు నీరు అందించాలని,పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను వెంటనే పూర్తి చేయాలని,సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం పూర్తి చేసి సాగునీరు అందించాలని,కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎం ఎస్ పి గ్యారెంటీ చట్టం తీసుకురావాలని,స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని అన్నారు,పత్తి రైతులకు క్రెడిట్ కార్డులు ఇచ్చి వారికి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని,కౌలు రైతుల సమస్యలు పరిష్కరించి వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని,సన్న,చిన్న కారు రైతులకు విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు,వ్యవసాయ పనిముట్లు ఉచితంగా వెంటనే అందించాలని,మార్కెట్లో నకిలీ విత్తనాలు పురుగుమందు అమ్ముతున్న దళారీలను అరికట్టాలని,పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన,గిరిజనేతర పేదలకు పట్టాలు ఇవ్వాలని,వారిపై ఫారెస్ట్ అధికారులు కొనసాగిస్తున్న దాడులు నిలిపివేయాలని,వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,దమ్మపేట మండలంలో మామిడి మొక్కల నర్సరీలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక%శీ%గ ప్రచారం చేస్తున్న పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని మొక్కల పంపకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని,ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతులకు జీవో 2013 ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ మహాసభలకు సహకరించిన మండల రైతాంగానికి,ప్రజలకు,సానుభూతిపరులకు,వ్యాపార వర్గాలవారికి,మీడియా మిత్రులకు అభినందనలు తెలియజేశారు.

# -వర్షా కాలం రాబోతున్నది వానకాల సీజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

-చెట్ల కింద ఉండకుండా పిడుగుల బారిన పడకుండా సురక్షితంగా ఉండాలని వివరిస్తున్న ప్రభుత్వ కళాకారులు,-కలుషితమైన నీళ్లు తాగకండి ఆరోగ్యాన్ని కాపాడుకొండి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 ( ప్రజా గొంతుక):




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆట పాటలతో ప్రజలకు వివరిస్తున్న జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారధి ప్రభుత్వ కళాకారులుఇటిక్యాల మండలం ప్రస్తుత వానకాలం సీజన్ భారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువుల ను పొలాల దగ్గర చెట్ల కింద ఉంచ కుండా సురక్షితమైన ప్రదేశాలకు చేర్చి మనం సాదుకున్న జంతువు లను కూడా కాపాడుకోవాలని వర్షా ల కురుస్తున్న సమయం లో చెట్ల కింద ఉండకుండా పిడుగుల బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా జాగ్రత్త గా ఉండాలని ప్రభుత్వ ఉద్యోగులు పాటల రూపంలో డప్పు కొడుతూ ప్రజలకు అవగాహ నకల్పిస్తున్నారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్పర్స న్ వెన్నెల గద్దర్, జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆరీఫుద్దీన్ గారి సౌజన్యంతో సాంస్కృతిక సారథి జిల్లా ప్రభుత్వ కళాకారుల మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలోసోమవారం ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామంలో కళాకారులురమాదేవి,కేశవులు,భూపతి,హాజరత్,స్వామి,కవిత,కృష్ణ,ప్రజలకు వర్షకాలంలో తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.



# ప్రజావాణికి 48 ఫిర్యాదులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయ ణ,నర్సిం గ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 48 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర పిఎసిఎస్ నందు వరి విత్తనాలు మరియు జీలుగులు పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణంలో పిఎసిఎస్ నందు రైతులకు వరి విత్తనాలు మరియు జిలుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదుగా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు అని ఇతర వనరుల పనితీరు మరియు సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చాలా ముఖ్యమైన అంశం అని అన్నారు. రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు జానీ పాషా ఫారుక్ మరియు రైతులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రు ను కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలపై కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం శ్రీశైలం గౌడ్ తో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.... పేద ప్రజలపై ఆగహిత్యాన్ని చాలాయిస్తే సహించబోనని..మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్సు పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000/- రూపాయలు అలాగే సభ్యత్వం కొరకు 1100/- రూపాయలు వసులు చేయడాన్ని ఖండించారు.ఈనెల 16న బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి అక్కడ జరుగుతున్న అవకతవకలను తెలుసుకోని సమస్యలపై అరతీశానన్నారు.లబ్ధిదారుల ఆరోపణమేరకు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యలపై, నూతన సొసైటీ ఏర్పాటు కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం ఇచ్చానన్నారు.780 లబ్ధిదారుల కుటుంబల నుండి మైంటెనెన్స్ 1000/-, సభ్యత్వానికి 1100/-, శెటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకలపై విచారణ జరుపాలని కలెక్టర్ కు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు,మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక మడుగుల మారిన కార్యాలయం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 (ప్రజా గొంతుక):

గద్వాల పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఎదురుగా ఎంపీడీవో కార్యాలయం వర్షపు నీటితో నిండి మడుగుల మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వ ఆసుపత్రి నుండి వచ్చే వరద నీరు ఎంపీడీవో కార్యాలయం చిన్న గేటు ద్వారా లోపలికి ప్రవేశించి చిన్నపాటి కుంటల మారిపోయింది. రోడ్డు పొడవుగా డ్రైనేజీ లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని తెలిపారు. ఇప్పటికైనా ఎంపీడీవో కార్యాలయంలోకి వర్షపు నీరు రాకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారు లు ప్రజలు కోరుతున్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో వాహనాల నిలుపుదల కోసం షెడ్డును నిర్మించండి.సిపిఎం డిమాండ్

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక



జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో వాహనాల నిలుపుదల కోసం ప్రత్యేకంగా షెడ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు సోమవారం ప్రజావాణిలో షెడ్ నిర్మాణానికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, అధికార యంత్రాంగం కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించడానికి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రజా అవసరాల రిత్యా రోజు వందల సంఖ్యలో ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తుంటారని అన్నారు వీరందరూ వాహనాల నిలుపుటకు ప్రత్యేక షెడ్డు ఏమీ లేకపోవడంతో ఆరుబయటే తమ వాహనాలను నిలుపుతున్నారని తెలిపారు రోజుకు సగటున సుమారు 200 వాహనాలు కలెక్టర్ కార్యాలయానికి వస్తుంటాయని, ప్రజావాణి సందర్భంగా ఆ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుందని అన్నారు వాహనాల నిలుపుదలకు ప్రత్యేక షెడ్డు లేకపోవడం వల్ల ఎండకు ఎండి వానకు తడిచి ప్రజలు తమ వాహనాలను తరచూ రిపేర్లకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాలలో వాహనాల నిలుపుదలకు ప్రత్యేకంగా షెడ్లు నిర్మించిన, జిల్లా కేంద్రంలో మాత్రం నిర్మించలేదన్నారు కోట్లాది రూపాయల ప్రజాధనంతో కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించిన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని అన్నారు కాబట్టి ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే కలెక్టర్ కార్యాలయంలో అధికార యంత్రాంగానికి ప్రజలకు వాహనాల నిలుపుదలకు షెడ్ ను నిర్మించాలని కోరారు అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో అదనంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు .

# మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకుదాం

ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోవు సురేష్ మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 26 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకొని నెల 31వ తేదీన ఢిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోవు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని వరంగల్ కు విచ్చేయుచున్న మందకృష్ణ గారికి జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకడానికి వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, జన్ను దినేష్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, ముక్కెర ముకేశ్ మాదిగ, మామిడి భాస్కర్ మాదిగ, పోతుగంటి సాంబరాజు మాదిగ,గజ్జి సదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# గట్టు పి ఏ సి ఎస్ లో జీలుగ విత్తనాలు పంపిణీ


జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక




గట్టు మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రభుత్వం రైతులకు సబ్సిడీ క్రింద జీలుగ విత్తనాలు అందించడం జరుగుతుంది.కావున ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులైన క్యామ వెంకటేశ్వర్లు చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగింది.జీలుగ వలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో హనుమంత్ రెడ్డి, ఏఈఓ తిరుమలేష్ సంఘం సిబ్బంది పంపిణీ కార్యక్రమంలో రైతు సోదరులు అందరూ పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రిసహాయనిది

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 26:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవనగారి శ్రీనివాస్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులకు దొంతి గ్రామానికి చెందిన ముగ్గురు బాధితులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న మూడు నెలల లోపే చెక్కులను విడుదల చేయించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.నీరుడి మురళికి 29,000 కటిక శ్రీనివాస్ కి 22,000 కటిక పద్మ కి 11,500 చెక్కులను నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేయించిన భవనగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా, పెద్దపట్ల మాధవరెడ్డి, కాముని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 26:




మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయ ప్రారంభోత్సవం జూన్ 3,4,5 తేదీలలో అంగరంగ వైభవంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ మహెూత్తరమైన కార్యానికి విచ్చేయవలసిందిగా మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారికి శివంపేట మండల కేంద్రానికి చెందిన వేద పండితులు, ఉపాధ్యాయుడు శ్రీ శాస్త్రుల వామన్ శర్మ శ్రీ గురుపిఠం ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

# అచ్చంపేటలో రూ.43 కోట్లతో 5 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**





అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. ఈ సందర్బంగా మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉప కేంద్రాలకు కోట్లు 43, అంచనా వ్యయంతో 5 విద్యుత్ ఉప కేంద్రలు నిర్మించారు. ఈ సబ్ స్టేషన్ ల ద్వారా అచ్చంపేట నియోజకవర్గం పదరా, బల్మూరు, లింగాల, వంగూరు, ఉప్పునుంతల మండలాల్లోని ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరును న్నాయని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ కరెంట్ ఉత్పత్తిపై, ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం. తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శంగా దేశంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నడూ లేని విధంగా ఇల్లు లేని పేద ప్రజల ఇంటి కలను సాకారం చేయాలని ఉద్దేశంతోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు. గిరిజన బిడ్డలకు 12,600 కోట్లతో పథకాన్ని ప్రారంభించడం ఓ గొప్ప సాహసంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అభివర్ణించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఈ పథకం చేయూతని ఇస్తుంది అన్నారు. ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే అవకాడో వంటి పంటలను గిరిజనులకు అందుబాటులోకి తీసుకు వచ్చాము, ఈ పంట రెండు సంవత్సరాల్లో ఫలితాలు ఇస్తుంది ఆలోపు గిరిజనులకు ఆదాయం వచ్చేలా అంతర పంటలు సాగుకు ఉచితంగా ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు పంపిణీ చేస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. మేం తెచ్చి ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్ గా మిగులుతుంది. కులగనను విజయవంతంగా ఎలా పూర్తి చేశారు అని దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను అడుగుతున్నాయి. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించిన ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే... మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశాం. ఇంకా కొన్ని మిగిలిపోతే ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించాం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కల ను సాకారం చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బిల్లు గృహ జ్యోతి పథకంతో రాష్ట్రంలో 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా పోయింది, ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుంది, ఎంతటి ఆర్థిక భారం అయినా సరే రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం. గత పాలకులు నాలుగు ఇల్లు కూడా నిర్మించలేదు అని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపినారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు మిగులు విద్యుత్తు అందిస్తాం, ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే స్థాయికి ఎదుగుతాం అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం అన్నారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల ఖర్చు భారం తగ్గించేందుకు రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సీట్లకు 24 గంటల ఉచిత కరెంటు అందజేస్తున్నాం, రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు 12,500 కోట్లు చెల్లిస్తుంది ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ప్రాజెక్టు జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనే డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మూడు నెలలు ఆరు నెలలు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసినట్టు అచ్చంపేట నియోజకవర్గం లో 45వేల పంపుసెట్ల కు సోలార్ పవర్ ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ,%ొా% ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, అకుంఠిత దీక్షతో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక వనరులను మెరుగుపరిచేందుకు అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ఉచిత సోలార్ విద్యుత్ అందించి, ఆర్థికంగా ప్రయోజనం కల్పించేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే, ప్రజా సంక్షేమాన్ని ఆపకుండా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేస్తుందని తెలిపారు.ఈ సందర్బంగా మంత్రి మల్లు రవి మాట్లాడుతూ,%ొా% ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్రానికి రెండు కళ్ళల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవహరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండి.. ఇందిరా జలవికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం అని తెలిపారు. సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదల కోసం ఖర్చు చేస్తాం అన్నారు, ఈ ఆలోచనలో భాగంగానే ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. పేద ప్రజల ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తూనే పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అందుకు పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మంత్రి జూపల్లి కృష్ణారావు సారధ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పనులన్నీటికి పెద్ద పూజారిగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వివరించారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సహకారంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని ఆయన తెలిపారుఈ సందర్బంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ,%ొా% అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ అంతరాయం లేకుండా వ్యవసాయానికి నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో 43 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభం శంకుస్థాపన పనులు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల గిరిజన ప్రజల సంక్షేమం కోసం ఇటీవలే ఇందిరా సౌర గిరి వికాసం పథకాన్ని తీసుకురావడం ద్వారా అచ్చంపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. నియోజకవర్గానికి అదనంగా మరో 300 ట్రాన్స్ఫార్మర్లు కావాలని, అచ్చంపేట నియోజకవర్గానికి మరో 1000 ఇందిరమ్మ ఇండ్లను అందించాలని ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గానికి ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నూతన సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు అందజేయడం ఇదే తొలిసారి జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్,వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, జిల్లా ఓబీసీ చైర్మన్ గిరివర్ధన్ గౌడ్, జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కాశన్నా యాదవ్,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు?"

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అచ్చంపేటలో భారీ బహిరంగ సభలో విమర్శల విరుచుకు పడ్డ డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



"దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు?" అంటూ బహిరంగంగా ప్రశ్నించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, తెలంగాణ రాష్ట్రాన్ని దెయ్యాల చీకటి నుంచి బయట పడేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సోమవారం అచ్చంపేటలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ చుట్టూ ఉన్న వ్యక్తులే ఇప్పుడు 'దెయ్యాలు' అని ఆయన కుమార్తె కవిత కూడా అంటున్నారంటే, గత పాలన ఎలా ఉండేదో తేటతెల్లమవుతుందని వ్యాఖ్యానించారు. "ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన యువతకు కేసీఆర్ పాలనలో ఉద్యోగ అవకాశాలు రాలేదు. గ్రూప్-1 పరీక్ష కూడా నిర్వహించలేకపోయారు. అయితే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఏడాదిలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాల ప్రక్రియ ప్రారంభించి, ఇప్పటివరకు 57 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మరో 30 వేల ఉద్యోగాల ప్రక్రియ కొనసాగుతోంది," అని భట్టి చెప్పారు.విధేయతతో కాక, ప్రజా సంక్షేమంతో నడిచే ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. "వందమంది కేసీఆర్‌లు అడ్డుపడ్డా తెలంగాణ అభివృద్ధి ఆగదు," అని స్పష్టం చేశారు.రైతులకు మద్దతుగా 24 గంటల ఉచిత కరెంటు, 500 రూపాయల బోనస్‌తోపాటు లక్ష రూపాయల రుణమాఫీ కూడా దశలవారీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గిరిజన అభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' కార్యక్రమాలు చేపడుతున్నామని అయన తెలిపారు.ప్రజల ఆర్థిక బలాన్ని పెంచే దిశగా 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మహిళల కోసం వడ్డీ లేని రుణాల బాటలో ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. "కేసీఆర్‌కు ప్రజల అభివృద్ధి అసహనంగా ఉంది కాబట్టే ఆయన ఫామ్ హౌస్ లో కన్నీరు కారుస్తున్నారు," అని విరుచుకుపడ్డారు.రాష్ట్రంలోని విద్యుత్ వనరుల విస్తరణ, పునర్వినియోగయోగ్య విద్యుత్ లక్ష్యాలపై కూడా వివరించిన డిప్యూటీ సీఎం, రాబోయే రోజుల్లో తెలంగాణ సర్ప్లస్ పవర్ స్టేట్ గా మారనుందని చెప్పారు."ఇది ప్రజల ప్రభుత్వం. ప్రజల మద్దతుతోనే ఇది పదకాలపాటు కొనసాగుతుందని, దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది," అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.



# అత్యవసర సమయాల్లో రోగులను - కాపాడడం లో కీలక పాత్ర అంబులెన్స్ పైలెట్ లు..

-పైలెట్ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి - శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కో ఆర్డినేటర్ రత్నమయ్య,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 ( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రిలోని 108 అంబులెన్స్ కార్యాలయంలో పైలెట్ దినోత్సవ వేడుకలను కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో 108 జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య మాట్లాడుతూ...ప్రమాద సంఘటన స్థలంలో క్షతగాత్రులు ప్రాణాలతో విలవిలలాడుతున్న సమయంలో సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించడంలో అంబులె న్స్ పైలెట్ల పాత్ర మరువలేనిదని అన్నారు. అంతేకాకుండా పేషంటు పరిస్థితి సీరియస్ గా ఉన్న సమ యంలో డాక్టర్ల సూచన మేరకు దూరప్రాంతాలైనకర్నూల్,మహబూబ్ నగర్ హైదరాబాద్ వంటి నగరాలలోని ఆస్పత్రులలో చేర్పించి రోగికి వైద్యాన్ని అందించడంలో అంబులెన్స్ పైలెట్ ల కృషి వెలకట్టలేనిదని అన్నారు. రోగులను తమ ఇంటి మనసులుగా భావించడంలో అంబులెన్స్ పైలెట్ లు మానవత్వానికి మారుపేరు అని అన్నారు.అదేవిధంగా పైలెట్ లు రాత్రినకా,పగలనకా డ్యూటీ చేస్తున్న సమయంలో తమ ఆరోగ్యం పట్ల కూడా చూసుకోవా లని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంబులెన్స్ పైలెట్లుపాల్వాయిఅంజి,అభిషేక్,స్యాసు,కృష్ణ,భాస్కర్,ప్రభాకర్,బిజ్వారంరవి,తిక్కన్న,రఘు,రవి,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషన్ లు తిమ్మేష్,శ్రీను,మహేష్ లు పాల్గొన్నారు.

# అయిజమండల కేంద్రానికి కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయండి...

కాలేజీ విద్యార్థులకు వసతి గృహాలు లేక కొంతమంది చదువుకు దూరం అవుతున్నారు.జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన, బి ఆర్ ఎస్ విరాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 26 (ప్రజా గొంతుక):




చాలా ఏళ్లకాలం నుంచి ఐజ మండలంనకు కాలేజీకి సంబంధించిన వసతులు గృహాలు లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తా ఉన్నారు.దాదాపు ప్రతి సంవత్సరం 1000 మందికి పైగా టెన్త్ క్లాస్ పాస్డ్ అవుట్ అవుతున్నారు.తక్షణమే ఐజ మండల కేంద్రమునకు ఎసి సి బి సి బాలికల అండ్ బాలుర కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరశురాముడు ఉత్తనూరి, శ్రీనివాసులు రమేష్, మహేష్, నరేష్లు తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ అంత్యక్రియలలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మాజీ సర్పంచ్ నేనావత్ వెంకట్ రాముల నాయక్ దుబ్బచర్ల గ్రామం

మాజీ సర్పంచ్ మరణంతో... గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు నేనవత్.వెంకట్ రాములు నాయక్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి దుబ్బచర్ల గ్రామం చేరుకుని వెంకట్ రాములు నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ జేసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు..మహేశ్వరం మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మాజీ సర్పంచ్లు సిల్వా రెడ్డి,మంత్రి.రాజేష్,జాటోత్ మోతిలాల్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

# మంచి ఆలోచనలతో విశ్వ విజేతలుగా మారొచ్చు: కెఎల్ఆర్

మానసిక, శారీరకంగా ధృఢంగా ఉండాలి.

రావిర్యాల యోగా ఆశ్రమ విద్యార్థులకు కిచ్చెన్న పాఠాలు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఉన్న యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు వస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని లీడ్ ఇండియా, ట్రస్టు అధినేత, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ గాయత్రి యోగా ఆశ్రమంలో రెండు రోజుల పాటు లీడిండియాప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీమ్ కృషి చేస్తోందని అన్నారు.సమాజం, తల్లిదండ్రులను గౌరవిస్తూ... వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలో శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇస్తారు.ధైర్యసహసాలతో... గొప్ప ఆలోచనలు, ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు వస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై పాఠాలు చెప్పిన కిచ్చెన్నతో కలిసి కింద కూర్చుని ఫోటోలు దిగారు.ఈకార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, లీడ్ ఇండియా టీమ్, కెఎల్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



# గల్లి క్రికెటర్ లే.... రేపటి ఢిల్లీ క్రికెటర్లు

నవతరం ప్రీమియర్ లీగ్ సీజన్5 క్రికెటర్లకు అండగా నవతరం యూత్ ......

క్రికెటర్లను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరి పైన ఉంది

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం మహేశ్వరం కందుకూర్ మండల కేంద్రంలో గల వైఎస్ఆర్ మినీస్టేడియం లో ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరిగింది..మొదటి బహుమతి కింద శివ గౌడ్ ధోని టీమ్ కి సౌడపు శేఖర్ గౌడ్ 30,000 లతో మరియు రెండవ బహుమతి తాళ్ల అఖిల్ సోను టీమ్ కి ఢిల్లీ కృష్ణ ముదిరాజ్ 17,000 రూపాయలు మరియు నిర్వాహకులు విజేతలకు మరియు రన్నర్సప్ కి షీల్డ్స్ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..నవతరం యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించి యువకుల్లో ఉత్సాహం నింపడం జరుగుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో మండల కేంద్రం లో నవతరం యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని అన్నారు.నవతరం యూత్ అధ్యక్షుడు మంచన రాజశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సౌడపు శేఖర్ గౌడ్,ఢిల్లీ కృష్ణ ముదిరాజ్,యూత్ మాజీ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,తాళ్ల కార్తీక్,బొక్క దీక్షిత్ రెడ్డి,నిరంజన్,అజీజ్ ,వెంకటేష్,శివ గౌడ్,సోను,శ్రీనివాస్ గౌడ్ నాయకులు సంజీవ రెడ్డి,ఖదీర్,రవిందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నిర్వాహకులు మల్లేష్,వంశీ,ప్రశాంత్,మహేందర్,టిల్లు,నాగార్జున,శ్యామ్ బాబు,సల్మాన్,ముఖీం,బాషి,శ్రీధర్,శ్రవణ్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణా తరగతులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్స్ సర్వేయర్లగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు ఈరోజు నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.ప్రభుత్వ కొత్త భూ రికార్డుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులను రెండు బ్యాచులుగా విభజించి ఉదయం పూట థియరీ తరగతులు నిర్వహిస్తారని, మధ్యాహ్నం క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి సర్వేపై శిక్షణ ఇస్తారని తెలిపారు.శిక్షణ తరగతులకు హాజరైన అభ్యర్థుల విద్యా అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు సర్వేకు సంబంధించిన గొలుసులు,క్రాస్ స్టాప్, క్యాలిక్యులేటర్,స్కేల్, పెన్సిల్,నోట్ బుక్స్ తో పాటు స్టడీ మెటీరియల్ కు సంబంధించిన కిట్లను అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాల ఏడి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్ మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ,శిరిడి సాయి దేవాలయాలకు కంచు గంటలు విరాళం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 26:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామ వాస్తవ్యులు అక్కమల్ల లక్ష్మీ మైసయ్య యాదవ్ దంపతులు గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి దేవాలయము మరియు శ్రీ షిరిడి సాయిమందిరమునకు 14 కిలోల బరువుగల రెండు కంచు గంటలు 22 వేలు విలువైనవి అందచేశారు. ఆ గురుదేవుల కృప ఆశీస్సులు వర్షించి వారి కుటుంబ అందరు ఆయురారోగ్యాలు, సర్వ సౌభాగ్యాలతో సుఖ సంతోషాలు, పొందాలని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు అభ్యర్ధుస్తున్నారు.



## కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ విలాస్‌లో నివాసం ఉండే స్వర్గీయ కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ రాజ్యంలోనే... పేదోడికి న్యాయం జరుగుతుంది

లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన గ్రామ కమిటీ సభ్యులు బండరాజు
ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో.. ముగ్గు పోయించిన నాయకులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలను గ్రామ కమిటీ సభ్యులు బండరాజు గ్రామ సెక్రటరీ శ్రీనివాస చారి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాల ప్రొసీడింగ్స్ అందజేసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బండ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వి, చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు బండ కృష్ణయ్య, ఆదార్ల బాలరాజు, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కరెంట్‌షాక్ తో పాడి గేదె మృతి

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 26:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాసం గారి మల్లేశా పాడి గేదె గడ్డి మేస్తూ ట్రాన్స్ఫారం వద్ద కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. పాడి గేదెను రక్షించబోయిన మహిళకు తృటిలో ప్రమాదం తప్పింది. పలుమార్లు విద్యుత్ శాఖ సిబ్బందికి ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉందని చెప్పిన పట్టించుకోని విద్యుత్ శాఖ సిబ్బంది. సుమారు పాడి గేదే విలువ 60 వేల వరకు ఉంటుందని రైతు మల్లేశ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

## రోహిణి కార్తె ప్రారంభం.. రోళ్లు పగిలే ఎండల్లేవు!

ఈ సారి వేసవికాలం వర్షాకాలంలా మారింది.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు పరిస్థితులే మారిపోయాయి. నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయని నానుడి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది. మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయేమోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం,వెంకటాపురం మండలాలకు చెందిన వారు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేయగా చెక్కులను పిల్ల.నయమ్ 36,000రూ,,లు భద్రాచలం. పెరల. సుశీల. 16,000రూ,,లు భద్రాచలం. జజ్జవి. సూర్యారావు 17,000రూ,,లు వెంకటాపురం మండలానికి చెందిన వారికి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ, మండల నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టుని రీసర్వే చేయాలి.కొండా చరణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.గ్రామ కమిటీ ఎంపిక చేసిన లిస్టుని పంచాయితీ బోర్డులో పెట్టాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిజమైన అర్హులకు మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజలు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో గ్రామ కమిటీలు ఎంపిక చేసిన ఇందిరమ్మ లిస్టు లో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని తెలిపారు మూడో లిస్టులో చేర్చవలసిన పేర్లను రాజకీయ కుట్రలో భాగంగా మొదటి లిస్టులోనే చేర్చారని విమర్శించారు.ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అపహస్యం చేస్తుందని విమర్శించారు నిరుపేదలకు మొదటి దశలో ఇల్లు దక్కాలని ఒకపక్క ప్రభుత్వం చెబుతుంటే చర్ల మండలంలో మాత్రం ఆ ప్రభుత్వం యొక్క లక్ష్యానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు.గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు ని మండలంలోని ఉన్నత అధికారులు రీ సర్వే నిర్వహించాలని కోరారు ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులో అర్హత లేని వారిని గుర్తించి వారి పేర్లు రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఆ లిస్టులో చేర్చాలని తద్వారా నిరుపేదలకు న్యాయం చేయాలని అన్నారు.తక్షణమే అధికారులు ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులను పంచాయతీ బోర్డులో పెట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల నిజమైన అర్హులను గుర్తించి ఉద్యమిస్తామని తెలిపారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారికి ఎంపీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్ పార్టీచర్ల మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ పార్టీ కోశాధికారి పంబి కుమారి మండలం పార్టీ ఈసీ నెంబర్ గుర్రాల విజయ్ కుమార్,పార్టీ మండల ఈసీ నెంబర్ ఏకుల వెంకటేశ్వర్లు.పార్టీ కుదునూరు సెక్టార్ అధ్యక్షులు వర్షిక త్రిమూర్తులు.గొంపల్లి సెక్టార్ కార్యదర్శి పున్నారావు.పార్టీ నాయకులు రాజు. శాంత.వీరేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోటారాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న కందుల రాంబాబు కుమారుడు డా. వెంకట్ వినూత్న ల వివాహ రిసెప్షన్ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు యన్నం కోటేశ్వరరావు ఏ పి సి ఎస్ చైర్మన్ కటికల సీతరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పసుపు కుంకుమ కింద మా తల్లిదండ్రులు ఇచ్చిన భూమి ని తమకు దక్కేలా న్యాయం చేయాలి


విలేకరుల సమావేశంలో రాంపల్లి ఉమ ఆవేదన ప్రజా గొంతుక న్యూస్,(మే26) సూర్యాపేట ప్రతినిధి:




పసుపు కుంకుమల కింద మా తల్లిదండ్రులు సురభి బుచ్చయ్య, లచ్చమ్మలు ఇచ్చిన భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలని సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన రాంపల్లి ఉమ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నా తల్లిదండ్రులు, నా సోదరుడైన సురభి సైదులు, 2007 సంవత్సరంలో తమ వివాహ సమయంలో పసుపు కుంకుమల కింద ఆత్మకూర్ ఎస్ మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామ రెవిన్యూ శివారు లోని సర్వే నెంబర్ 116/ఆ/2 లో 0-21గుంటలు, సర్వేనెంబర్ 119/ఇ1 లో ఎకరం ఇరవై రెండు గుంటలు మొత్తం విస్తీర్ణం రెండెకరాల మూడు గుంటల భూమి తమకు రిజిస్ట్రేషన్ చేసి పట్టా పాస్ పుస్తకం మంజూర అయిందని నాటి నుంచి నేటి వరకు అట్టి భూమిని సేద్యం చేసుకుంటూ కబ్జాలో తాము ఉన్నామని తెలిపారు. నా తండ్రి సురభి బుచ్చయ్య (లేటు) మరణించిన కొంతకాలం తర్వాత నా సోదరుడు సురభి సైదులు, వదిన ధనలక్ష్మి, తమను ఆ భూమి పైకి రానివ్వకుండా పదే పదే ఇబ్బందులు పెడుతూ భూమిని సేద్యం చేయనీయకుండా భూమి పైకి వస్తే తమ కుటుంబాన్ని చంపుతానని బెదిరిస్తున్నారని వారినుంచి తమకు ప్రాణహాని ఉందని బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సోదరి సురభి అంజమ్మ తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తమకు రిజిస్ట్రేషన్ చేసిందని ఆ ఇల్లును కూడా తమకు దక్కకుండా దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీ మారుతి నగర్‌లో బ్యాడ్మింటన్ టోర్నీకి హుషారైన చిన్నారులు

విజేతలకు మాజీ కార్పొరేటర్ అర్జున్ చేతుల మీదుగా బహుమతులు
క్రీడా అభివృద్ధికి ప్రతి కాలనీలో కోచింగ్ శిబిరాలు అవసరం %-% సూర్ణగంటి అర్జున్
పిల్లల్లో క్రీడా స్ఫూర్తి పెంచడమే మా లక్ష్యం %-% కాలనీ అధ్యక్షుడు నరేష్ ప్రజా గొంతుక/మే 26:




బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీ మారుతి నగర్ కాలనీలో వెంకట్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ ఇంటర్నల్ టోర్నమెంట్ శనివారం ఉదయంతో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్ అర్జున్ మాట్లాడుతూ, “చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఇక్కడినుంచే ఎదగాలి. ప్రతి కాలనీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు కొనసాగాలి” అని ఆకాంక్షించారు. కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ, “శ్రీ మారుతి నగర్ నుంచి చిన్నారులు క్రీడా రంగంలో ముందుకు రావడం గర్వంగా ఉంది. ఇటువంటి కార్యక్రమాలకు కాలనీ సంఘం తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం” అని పేర్కొన్నారు. ఈ టోర్నీలో పి. ప్రసన్న, ఎన్. మేఘన విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కు నీలం వెంకట్ మల్లూ నేతృత్వంలోని కోచ్‌ల బృందం శిక్షణ అందించింది. కార్యక్రమంలో నీలం స్వరూప్, నీలం నిశాంత్ శివ, కిట్టు, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా, ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ భావం, సహనంతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అతిథులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 26 వ వర్ధంతి.

ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు. హిందూ బిసి మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్.
శివంపేట.ప్రజాగొంతుక న్యూస్,మే 26 :



భువనగిరిలో తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి సందర్భంగా ఆమె యొక్క ఆశయాలను గుర్తు చేస్తూ ఆమె పాట ఒక విప్లవం ఆమె మాట చైతన్యం ఆమె పాట తూట.ఆమె యొక్క బాట పాలకవర్గం ఆమె యొక్క శరీరాన్ని మాత్రం 17 ముక్కలలు గా చేయగలిగారు.గాని ఆమె యొక్క ఆశయాలను మాత్రం వేరు చేయలేకపోయారు. లలితక్క కుటుంబం నల్గొండ జిల్లా నాంచారపేట గ్రామం నుండి పేదరికం వల్ల భువనగిరి వలస పోవడం జరిగింది. 16 ఏండ్ల వయస్సు నుండి కాటన్స్ స్పిల్లింగ్ మిల్లులో పనికి వెళ్ళేది. ఒకపక్క కూలీగా పని చేస్తూ మరో పక్క ఉద్యమాలలో పనిచేయడం జరిగింది. మహిళల హక్కుల కోసం మహిళా స్రవంతిని ఏర్పాటు చేసి మహిళలకు స్ఫూర్తిని కలిగించిన మహావీరశాలి బెల్లిలలితక్క ప్రజలను చైతన్యం చేసి ప్రజాముద్యమాలు నడిపిన వీరనారి అణగారిన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన యువతి లలితక్క ప్రజా ఉద్యమాలలో తన పాటను చైతన్యం చేసి మహిళలకు స్ఫూర్తి కలిగించాలని తన మాట తన యాస తన పాట రూపంలో ప్రజల్లో చైతన్యం పరుస్తూ మారోజు వీరన్న ఆదేశాల మేరకు 1997 మార్చిలో దగా పడ్డ తెలంగాణ ఉద్యమం భువనగిరి ప్రాంతంలో మొదటి సభ 40,000 మందితో సభ అంతా దద్దరిల్లేలా తన గళం విప్పింది అలాగే 1998 లో రెండవ సభ కూడా తన మాట తన మాటతో సభ దద్దరిల్లి తెలంగాణ అంతట బెల్లీ లలితక్క మాట వినిపించింది అలాగే తెలంగాణ ఉద్యమంలో పోరాడి ప్రజల్లో తన పాటను వినిపించి తెలంగాణ గాన కోకిలగా బిరుదు బెల్లీ లలితక్క అందుకోవడం జరిగింది.అలాగే ఆమె ఆశయాలను గుర్తు చేస్తూ తమ యొక్క స్తూపం వద్ద చిత్రపటానికి పువ్వులు పువ్వుల మాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు భక్తుల సిద్దేశ్వర ఆజాద్ పటేల్, హిందూ బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ పొంగలి నరహరి, సమన్వయ సమితి అధ్యక్షుడు నందు, రాష్ట్ర అధ్యక్షురాలు రేణుక, రజక సంఘం అధ్యక్షుడు మరిపల్లి శ్రీనివాస్,బెల్లీ లలిత అక్క కుమారుడు, సూర్యప్రకాష్. బెల్లి చంద్రశేఖర్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్,(మే26) సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు, సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నమోదు పెంచాలనే లక్ష్యంతో ప్రచార జాత నల్లగొండలో ప్రారంభించి సూర్యాపేట చేరుకున్న సందర్భంగా స్థానిక వాణిజ్యభవన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, సమానమైన విద్య అందించాలని, ఉపాధ్యాయులు సమాజంతో మమేకమై విద్యార్థుల తల్లిదండ్రుల కు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు విద్యపై వారి సంపాదనలో అధిక శాతాన్ని ఖర్చు పెట్టాల్సి వస్తుందని తద్వారా ఆర్థికంగా దిగజారే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించి, అదేవిధంగా ఉపాధ్యాయుల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ.మంగ ,జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి ,దండ భాస్కర్ రెడ్డి గోపాల కిషన్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, జిల్లా కార్యదర్శులు బి ఆడం, చిలక రమేష్, డీ.లాలు, ఆర్ శ్రీను, బి పాపిరెడ్డి ,పి కరుణాకర్ రెడ్డి, పి నాగేశ్వరరావు ,ఏ సీనయ్య ,డి బిక్షం, కే రాఘవులు ,డి చంద్రు తదితరులు పాల్గొన్నారు.టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

# శవాన్ని ఇవ్వలేం.. మావోయిస్టు విజయలక్ష్మి శవం కుళ్ళింది

బంధువులకు శవాన్ని అప్పజెప్పలేమని చేతులెత్తేసిన పోలీసులు అక్కడే అంత్యక్రియలు చేస్తామని తేల్చి చెప్పిన పోలీసు పోలీసు ఉన్నతాధికారి ఛత్తీస్ ఘడ్ లో విజయలక్ష్మి బంధువుల ఆవేదన బూటకపు ఎన్కౌంటర్ కాబట్టే శవాన్ని అప్పజెప్పలేదు కేశంపేటకు చెందిన బంధువు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆందోళన ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మావోయిస్టు విజయలక్ష్మి అలియాస్ భూమిక శవం పూర్తిగా కుళ్ళిపోయిందని ఈ పరిస్థితుల్లో శవాన్ని బంధువులకు అప్పజెప్పలేమని ఛత్తీస్ గడ్ ప్రభుత్వం అదేవిధంగా, పోలీసు శాఖ చేతులెత్తేసింది. అంతేకాదు భూమిక అంత్యక్రియలు జరుపబోతున్నట్లు పోలీసు అధికారి ఒకరు మృతురాలు విజయలక్ష్మి బంధువులకు తేల్చి చెప్పడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. భూమిక దూరపు బంధువు కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి చెందిన ప్రేమ్ కుమార్ గౌడ్ ఇది అన్యాయమని శవాన్ని అప్పజెపుతామని చెప్పి అన్ని ఆధారాలు గుర్తింపు పత్రాలు తీసుకొని ఇప్పుడు కావాలని శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని ఇందులో పోలీసు శాఖ కుట్ర ఉందంటూ ప్రేమ్ కుమార్ గౌడ్ స్థానిక మీడియాకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. బూటకపు ఎన్కౌంటర్ చేసినందుకే శవాన్ని బంధువులకు అప్పజెప్పడం లేదని, బూటకపు ఎన్కౌంటర్ ఆనవాళ్లు గుర్తించే అవకాశం ఉంది కాబట్టి శవాలను బంధువులకు అప్పజెప్పడం లేదని ఇది దుర్మార్గపు చర్య అని ప్రేమ్ కుమార్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. నిన్న మొన్న శవాన్ని అప్పజెప్తామని చెప్పి శవాన్ని ఫ్రీజర్ లో పెట్టకుండా కుళ్లిపోయేలా చేశారని ఒక పథకం ప్రకారం కుట్ర చేసి భూమిక శవాన్ని ఇతర మావోయిస్టుల శవాలను అప్పగించలేదని ప్రేమ్ కుమార్ గౌడ్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలని ఇలా చివరిసారిగా కడసారి నివేదన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం పూర్తి దుర్మార్గమని ప్రేమ్ కుమార్ గౌడ్ కన్నీటిపర్యంతమయ్యాడు. ఇది దుర్మార్గమైన చర్య అని ఏ ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని చనిపోయాక కూడా కర్కశంగా శవాలపై రాజకీయాలు చేయడం తగదని ప్రేమ్ కుమార్ గౌడ్ అదేవిధంగా భూమిక తండ్రి బాధితుడు సాయిల్ గౌడ్ తదితర బాధితులు నారాయణపూర్ ప్రాంతం నుండి స్థానిక మీడియాకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దాదాపు శవం ఇచ్చే ప్రసక్తి లేదని చెబుతున్నారని ఇప్పటికే అంత్యక్రియలకు ఏర్పాట్లు కూడా అక్కడే చేశారని తెలిపారు. కనీసం తెలంగాణ నుండి తమ బంధువులను ఇక్కడికే చివరి చూపుల కోసం పిలుచుకుంటామని చెప్పినా కూడా వినడం లేదని మరి కొద్ది సేపట్లో శవాలను దహనం చేస్తున్నట్లు ఓ పోలీస్ అధికారి వచ్చి తమకు చెప్పాడని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు..

# ప్రజావానిలో (8) ప్రజా సమస్యల పైపిటిషన్, దరఖాస్తులు సమర్పించిన.

సామజిక కార్యకర్తలు శాంతకుమార్,రామ్ ప్రసాద్ రెడ్డి.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లామానవపాడుమండలంజల్లాపురంగ్రామానికి చెందినసామాజికకార్యకర్తలు రామ్ ప్రసాద్ రెడ్డి శాంతకుమార్,లుసోమవారంప్రజావాణి,సందర్భంగాపలుప్రజాసమస్యలపై జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ను కలిసి వినతిపత్రంఅందజేశారు.మానవపాడుమండలంలోనీజల్లాపురం,గోకులపాడు,కొర్విపాడు,గ్రామాలకునూతనబిటిరోడ్డుపనులనిమిత్తంటెండర్లు జరుగలేదనీ,అలాగే జల్లాపురంగ్రామంలోపల్లె దవాఖానా నిర్మాణం చేసి(రెండు)సంవత్సరాలుఅయినానేటికిప్రారంభంకాలేదనిమరియస్వాతంత్రంవచ్చి(78)సంవత్సరాలుఅవుతున్న(ఎస్సీ) మాదిగ సామాజిక వర్గానికి కమ్యూనిటి భవనం లేక పోవడంతో నూతనకమ్యూనిటిభవనంఏర్పాటుకొరకు,మరో ప్రమాదకరమైనసమస్య బిసిబ్రహ్మంగారి,కాలనిలో ఎన్నో ఏండ్ల నుండి మిద్దెలపైనే(33కేవీకరెంట్ లైన్) వెళ్లడంతో ఈ లైండ్ల కింద నివసించే ప్రజలకుఎలాంటిప్రాణాపాయం జరుగకముందే లైన్ పూర్తిగా తొలగించే విధంగా ఇదే గ్రామంలో ఎస్సీమాదిగస్మశానవాటికలోమనిషినిపూడ్చిన తర్వాత మట్టిచేతులను బట్టలకుతుడుసుకోవాల్సిందేతప్పనీటిసౌకర్యం లేదు ఈ స్మశాన వాటికలోచేతిబోరుపంపుఏర్పాటుచేయాలని పలుప్రజాసమస్యలపైన పిటిషన్ దరఖాస్తులను



సమర్పించడంజరిగిందని,జిల్లాకలెక్టర్,సానుకూలంగాస్పందించారని, సామాజిక కార్యకర్తలు రాంప్రసాద్ రెడ్డి, శాంత కుమారులుమీడియాకుతెలియజేశారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



ప్రజా గొంతుక న్యూస్,(మే26) సూర్యాపేట: క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ జిఎం స్టేడియంలో 15 రోజుల పాటు సాగనున్న క్రికెట్ లీగ్ సూర్యాపేటలో జిజేఆర్ ఆధ్వర్యంలో సూర్యాపేట క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట ప్రీమియర్ నియోజకవర్గ లీగ్ జరుగుతుందని ఈ సదవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రీమియర్ లీగ్ లో ఐపీఎల్ తరహాలో రోజుకు మూడు మ్యాచ్ లు, మొత్తం 34 మ్యాచులు, 15 రోజులపాటు ఈ టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిఒక లక్ష రూపాయలు దాత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ద్వితీయ బహుమతి 50, వేల దాత మన అమ్మ ఆస్పత్రి డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్, మీసేవ నిర్వాహకులు గొట్టిపర్తి శ్రీకాంత్, తృతీయ బహుమతి దాత 30 వేల రూపాయలు మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రౌండ్ స్పాన్సర్ దాత 40వేలు గుర్రం సత్యనారాయణరెడ్డి లు అందజేస్తారని తెలిపారు. ప్రీమియర్ లీగ్ లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులకు 15 రోజులపాటు వెన్న రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మణికుమార్, దేవేందర్, ఉపేందర్, వెన్న రవితేజ రెడ్డి, గొట్టిపర్తి శ్రీకాంత్, ప్రీమియర్ లీగ్ గ్రౌండ్ యాజమాన్యం వెన్న శ్రీనివాస్ రెడ్డి, గాలి ప్రవీణ్, మేకపోతుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కొరివి వీరన్న స్వామికి మొక్కులు చెల్లించిన మునగాల దంపతులు



ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్ అమ్మపేట గ్రామ వాస్తవ్యులు మునగాల గోపి ఉమాల ముద్దుల కుమారుడు మునగాల సోనూసూద్ పుట్టు వెంట్రుకల కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం కొరివి గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించి తల నీలాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య నాయనమ్మ మునగాల కొరివిరయ్య రాంబయమ్మ తాతయ్య అమ్మమ్మ సూరపల్లి పాపయ్య బాలమ్మ మేనమామ మేనత్త పెదనాన్న పెద్దమ్మ బాబాయి పిన్నమ్మ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# రీ ఓపెనింగ్ నాటికి విద్యార్థులకు యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండాలిసిందే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్: కల్వకుర్తి పట్టణంలోని యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) రమేష్ కుమార్, సెక్టోరియల్ ఆఫీసర్ వెంకటయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 31వ తేదీలోపు యూనిఫార్మ్ కుట్టిన పని పూర్తి చేసి అన్ని పాఠశాలలకు పంపిణీ చేయాలని మహిళా సంఘాలను కోరారు.పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభమయ్యే నేపథ్యంలో, అదేరోజున విద్యార్థులకు యూనిఫార్మ్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని డిఈఓ సూచించారు. ఈ విషయంలో జాప్యం జరగకుండా చూసుకోవాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు.

# మే 28న జాబ్ మేళా నిర్వహణ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో సెంటర్ మేనేజర్/ఈ.ఆర్.ఓ./ఎల్.పి.ఓ. సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# గుడ్డిమాల్కాపూర్‌లో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఘన ప్రారంభం



ప్రజా గొంతుక /హైదరాబాద్ నగరంలోని గుడ్డిమాల్కాపూర్ డివిజన్‌లో నవ యువక్ గణేష్ మండప్ అసోసియేషన్ మరియు భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) సంయుక్త ఆధ్వర్యంలో 1వ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బీజేవైఎం గుడ్డిమాల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు




ఆకాష్ సమర్థవంతంగా సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్, బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ హాజరై రెజ్లింగ్ విజేతలకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీలు అందజేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన యువ రెజ్లర్లను వారు అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, “యువత శారీరకంగా, మానసికంగా ధైర్యంగా ఎదగాలంటే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. బీజేపీ యువ మోర్చా ఎల్లప్పుడూ యువత కోసం పని చేస్తుంది. ఈ ఛాంపియన్‌షిప్ దీని సంకేతం.” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు యోగిరాజ్ సింగ్, తరుణ్ రెడ్డి, చంద్రశేఖర్, ఆకాష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.ఈ ఛాంపియన్‌షిప్ ద్వారా రెజ్లింగ్‌కు ఆసక్తి ఉన్న యువతకు ఒక మంచి వేదిక ఏర్పడిందని, దీన్ని ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# గండీడ్ నూతన తహసిల్దార్ గా మల్లికార్జున రావు

గండీడ్ మే 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల తహసిల్దార్ గా బి మల్లికార్జున రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాధవి ఆర్ ఐ కార్యాలయం ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మల్లికార్జున రావు మాట్లాడుతూ మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన : ఎంఈఓ రాంచందర్

ప్రజాగొంతుక,చౌడాపూర్:బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఎంఈఓ రాంచందర్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రాంచందర్ మాట్లాడుతూ...తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.పాఠ్య పుస్తకాలు,వర్క్‌బుక్స్,యూనిఫామ్స్,మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్న వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపిఓ రాజి రెడ్డి,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో పలు గ్రామాలకు చెందిన 391ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తమ ప్రభుత్వం ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తుందని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నాణ్యతలో తేడా రావద్దని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులంతా సకాలంలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా వారికి తోడ్పాటునందించాలని పేర్కొన్నారు.గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అభివృద్ధికి కృషి చేస్తాం : జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 26 (ప్రజాగొంతుక) : రానున్న బక్రీద్ పర్వదినాని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రార్థనలు అన్ని ఏర్పాట్లు చేయండి, నియోజకవర్గ అభివృద్ధికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలనీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే ని కలిసి రానున్న బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లను చేయాలని వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసేలా చూడాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులను నష్టపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.

## బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): ముజాహిద్ పూర్ ఐకెపి సెంటర్ లో జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్న సమాచారన్ని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు వడ్లు తూకం చేయకుండా వాటిని మిల్లుకు పంపకుండా ఉండటం వల్ల వర్షలు కురిసి వడ్లు మొలక రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు.అధికారులతో మాట్లాడి వెంటనే వడ్లు తూకం చేసి మిల్లులకు పంపకపోతే చర్యలు తీసుకోవడం తప్పని సరి అని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అరచేతితో రైతులకు వైకుంఠం చూపి,ప్రస్తుతం రైతులను మోసం చేస్తూ,500 రూపాయలు పెంచుతా అన్న మాట నెరవేర్చకుండా ఉన్న వడ్లు కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు అని ప్రస్తుతం ఇచ్చే 2320 రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ ప్రకటించిన ధరనే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ జిల్లా నాయకులు చంద్రలింగం,మోనాచారి,బిచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,బీజేపీ ఉపాధ్యక్షులు కొండా అంజి,రాతికింది రాజు,శ్రీనివాస్, శివ,సంతోష్,రైతులు చిన్నోజి, పెంటయ్య,నీల్య నాయక్, ఖయ్యుమ్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్లలో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవర్మ కాలనీ వాసులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,గిరి,రమేష్, రంగస్వామి,చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్ మల్లికార్జున,పండు, రమేష్, వెంకట్, చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నల్లగండ్ల గ్రామం వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం...



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని అందులో భాగంగా సెవెంత్ నుంచి డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఐటిఐ ఎం ఫార్మసీ ఇంటర్ డిగ్రీ తదితరు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా 90 కంపెనీలతో మెగా జామ్ మేళా ఏర్పాటు చేశామని దానికి గాను ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాల్గొన్నారు ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులకి కల్పించిన అవకాశానికి ఆన్లైన్ ద్వారా 9400, ఆఫ్లైన్ ద్వారా 3000 వేల మొత్తం 12400 నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారుచ్చినవారికీ కమిటీ నియమించి వచ్చినా నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ వాటర్ భోజనం వసతి కల్పించినారు ఈ కార్యక్రమంలో మార్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్ నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్ చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు సూరంపల్లి రామారావు మంగీలాల్ రాయల పుల్లయ్య ఏడుకొండలు కొప్పురావూరు శబరి రావూరి అజయ్ చార్లెస్ శంకర్ రాజు తెల్లూరి విరయ్య, తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది మే 26)ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి కు వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని చెప్పారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. భూ సమస్యలకు సంబంధించి -19, పింఛన్లకు సంబంధించిన -03 , డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి -01ఇతర సమస్యలు -29మొత్తం -52 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గుడి నిర్మాణనికి విరాళం

### పరిగి నియోజకవర్గం బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్

కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో కర్రే భరత్ కుమార్ ను మందిపాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి గుడి నిర్మాణం చేయడం జరుగుతుందని మందపాల్ నాయకులు చెప్పడం జరిగింది, కర్రే భరత్ కుమార్ తన వంతు తక్షణసాయంగా గుడి నిర్మాణానికి 5000 రూపాయలు మందిపాల్ గుడి నిర్మాణ కమిటీ నాయకులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, కోస్గి వెంకటయ్య, మొగులయ్య,యాదయ్య, పుట్టపాటి నర్సిములు,బన్నీ, భవాని కుమార్,గణేష్,వెంకట్ తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా పోతుల రాములు యాదవ్..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేద కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా అండగా నిలుస్తున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన చొప్పరి మల్లమ్మ కుటుంబాని పోతులరాములు యాదవ్ పరామర్శించి, నేనున్నానని ధైర్యం నింపి ఆ కుటుంబానికి వెంటనే సహాయంగా 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటికి వచ్చి పరామర్శించి ,మాకు సహాయంగా ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బుడిగె రామచంద్రం, దత్తరపు లాజర్ నర్సింగ ఎల్లేష్, శ్రీపతి అనిల్ కుమార్, సొప్పరి సత్తయ్య, నీల పాపయ్య ,పిట్టల కేశవులు, పిట్టల సుగుణమ్మ, పేరమైన సోమయ్య, కిష్టయ్య ,ఉపేందర్ తీగుళ్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని సన్మానించిన కంగ్టి మండల జర్నలిస్టులు



ప్రజా గొంతుక/ కంగ్టి మండలంసంగారెడ్డి జిల్లా ,నారాయణఖేడ్ నియోజకవర్గం, కంగ్టి మండలానికి ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ దుర్గరెడ్డి నీ కంగ్టి మండల జర్లలిస్టులు సోమవారం శాలువా పూలమాలతో సన్మానించారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని అన్నాడు సమాజంలో జర్లలిస్టుల పాత్ర చాలా కీలకమైనది అని ఎస్ఐ అన్నాడు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బిరదర్ చంద్రకాంత్, రెడ్డి వినోద్,రుస్తుం జలీల్, లాల్ కుమార్ తదితరులు ఉన్నారు

# మొబైల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం

### జిల్లా ఎస్పీ. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 26)సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి మెదక్ టౌన్లో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 35 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నామని అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై %ణూ% (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) %జజు×=% పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %జజు×=% (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక పోలీసు అధికారిని ఈ %జజు×=ూశీట్ఖశ్రీ% కి భాద్యతాధికారి గా నియమించడం జరిగినది అని, అతనిని పోలీసు స్టేషన్ కు వెళ్లి సంప్రదించిన అతను %జజు×=ూశీట్ఖశ్రీ% లో నిక్షిప్తం చేస్తాడు తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను %జజు×=% అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బంది .విజయ్ మరియు శ్రీ వెంకట్ మరియు, మహేందర్ గౌడ్ మరియు మెదక్ టౌన్ %జవఱతీ% పోర్టల్ బాధ్యతధికారి మౌనిక గార్లను జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు ఎస్పీ. ఎస్ మహేందర్, మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, మరియు మెదక్ టౌన్ ఎసై అమర్ , మరియు ఐటి కోర్ సిబ్బంది, విజయ్ , వెంకట్ , మహేందర్ గౌడ్ , మెదక్ టౌన్ %జవఱతీ% పోర్టల్ బాధ్యతధికారి మౌనిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ లావాదేవీల సామర్థ్యం పారదర్శకత మెరుగు

### లక్ష్యంగాలైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం



ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మే 26) శిక్షణలో ప్రతి అంశం పైన అవగాహన పెంపొందించుకోవాలనిక్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ప్రభుత్వం తరపున విధులు నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ నగేష్ సర్వేర్లకు సూచించారు.సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో స్థానిక %×ు×% కళాశాల ఆవరణలో ఆర్ట్స్ క్యాంపస్ లో రెండు నెలల సర్వేయర్లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొదటి విడతలో మొత్తం 116 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.జూన్ 26 వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు స్థానికస్థానిక %×ు×% కళాశాల ఆవరణలో ఆర్ట్స్ క్యాంపస్ లో శిక్షణ ప్రారంభించడం జరిగిందనిఈ శిక్షణ కార్యక్రమం జూలై- 26 తేదీన ముగుస్తుందని తెలిపారు.శిక్షణలో అవగాహన పొందిన ప్రతి అంశాన్ని బాధ్యతగా ప్రభుత్వపరంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్ లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారుప్రతీ రోజు ఉదయం పూట తరగతి గదిలో థియరీ, మధ్యాహ్నం పూట ప్రాక్టికల్ నేర్చుకోవలసి ఉంటుందని అన్నారు.భూ భారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న పట్టాదారుని యొక్క భూములకు సంబంధించిన కొలతలు, మ్యాప్ లు ప్రభుత్వ పరంగా తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. శిక్షకులు అన్ని అంశాలను బోధించాలని తెలిపారు. . శిక్షణ పొందిన తర్వాత ప్రభుత్వ పరంగా బాధ్యతతో విధులు నిర్వర్తించవలసి ఉంటుందని తెలిపారు. దీని వలన రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భూ కొలతల సహాయ సంచాలకులు శ్రీనివాస్, డిప్యూటీ సర్వేయర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గోవదను అడ్డుకోవాలి



ప్రజాగొంతుక (పాపన్నపేట మే 26) తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 1977 గోవధ నిషేధ చట్టాన్ని అతిక్రమిస్తూ ఇష్టానుసారంగా హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే గోమాతలను అక్రమంగా తరలిస్తూ పైశాచికంగా గోవులను వధిస్తున్నారు అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని గోవులను రక్షించి గోవధ కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని తద్వారా మతసామరస్యాన్ని కాపాడాలని విన్నవిస్తూ స్థానిక పాపన్నపేట తహసిల్దార్, మరియు సబ్ ఇన్స్పెక్టర్, కి బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ గోవులను వధించడం చట్టరీత్యా నేరం అని తెలిసిన కొందరు హిందువుల ఆరాధ్య దైవం గోమాతను ఆరోగ్యంగా ఉన్న గోవులను కూడా వధిస్తున్నారని దానికి అడ్డుగా వెళ్తున్న బిజెపి బజరంగ్దళ్ బీజేవైఎం నాయకుల పైన ఇష్టానుసారం దాడులకు పాల్పడుతున్నారని ఇకమీద ఇలాంటి చర్యలు పునరావృతం అయితే గోవులను అక్రమంగా తరలించినట్లయితే బిజెపి మరియు అనుబంధ సంస్థలు ఎక్కడికక్కడ గోవులను పట్టుకుంటామని హెచ్చరించారు. గోవులను తరలించే వారిపైన అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న వారి పైన శాఖ పర్యమైన చర్యలకు స్థానిక పోలీస్ శాఖ నుంచి కూడా సానుకూలమైన స్పందన వచ్చిందని, ఇకమీద బక్రీద్ సందర్భంగా కూడా ఉన్న గోవులను వధించకూడదని అలా జరిగినట్లయితే బిజెపి మరియు అనుబంధ సంస్థలు చూస్తూ ఊరుకోవని దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవం గోమాతను రక్షించుకోవడానికి ఎంత దూరమైనా వెళ్తామని కావున ఇదే హెచ్చరికగా భావించి బక్రీద్ సందర్భంగా కూడా గోవులను వధించకూడదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ నరేష్ బీజేవైఎం జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ సుంకరి సతీష్, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్ పాపన్నపేట మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు కేరూరి జగదీష్ బీజేవైఎం మండల నాయకులు మనోహర్,రాకేష్ , భరత్ గౌడ్,గోపాల్ రామతీర్థం, గోపాల్ శేరిపల్లి, భానుప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 26)సోమావారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.

ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.